**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

**తేది : 07.07.2015**
**విజయవాడ**

## 6గురు కౌలు రైతుల ఆత్మహత్యా యత్నం దేవదాయ శాఖాధికారులపై చర్య తీసుకోవాలి.
## - సిపిఐ(యం)

గుంటూరు జిల్లా అమృతలూరు మండలం కోరు తాడిపర్రు గ్రామంలో 9 దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్న భూములను దేవదాయ శాఖాధికారులు 06.07.2015న వేలం వేశారు. తమ జీవనోపాధి పోవడంతో దిక్కుతోచని 6 గురు కౌలురైతులు ఆత్మహత్యకు ప్రయత్నించారు. ఈ ఘటన దిగ్భ్రాంతిని కలిగించింది. బాధ్యులైన దేవాదాయ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

90 సంవత్సరాలుగా పేద రైతులు సాగుచేసుకుంటున్న ఆ భూమి దేవస్థానం వారిదా-ఎస్టేట్‌వారివా అనే వివాదం సాగుతున్నది. చివరకు సిసిఎల్ఏ కోర్టుకు వివాదం చేరింది. తదుపరి తీర్పు వెలువడే వరకు ఆభూముల్లోకి ఇరు పక్షాలు వెళ్ళరాదని కోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఆ ఉత్తర్వులు ఉల్లంఘించి, నిరసనలు, ఆత్మహత్యాయత్నాలు ఖాతరు చేయకుండా దేవాదాయ శాఖాధికారులు భూమిని వేలం వేయడం దుర్మార్గం.

రైతు బాంధువని, రైతుల కోసం చాలా చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం పరిశ్రమాధిపతులకు వేలాది ఎకరాలు కేటాయిస్తున్నది. కాని దశాబ్దాల తరబడి సాగుచేసుకుంటూ బ్రతుకుతున్న పేదరైతులకు భూమి పట్టాలు ఇవ్వకపోవడం రైతులపట్ల ప్రభుత్వ వైఖరికి ఇది నిదర్శనం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి. దశాబ్దాల తరబడి సాగుచేసుకుంటున్న రైతులకు ఆ భూమిపై పట్టాలివ్వాలని, వారిని సాగునుండి తొలగించరాదని డిమాండ్ చేస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి